06ATP06_06ATP06.qxd 06-01-2025 PM 11:06 Page 1



## ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటి కమిషనర్



రికార్డులు పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

**కంబదూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

కంబదూరులోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య , అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి సోమవారం ఆకస్మిక తనిఖీ చేసినట్లు ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ మీడియాకు తెలిపారు. అనంతరం వారు పలు రికార్డులు పరిశీలించడంతోపాటు పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకుని త్వరితగతిన విచారణ చేపట్టి పూర్తి చేయాలనీ సూచించినట్లు చెప్పారు. అంతేకాకుండా నాటు సారా, కర్ణాటక మద్యం విక్రయించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అక్రమంగా కర్ణాటక మద్యం రవాణా చేసే వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు.

## టెలిఫోన్ కేబుల్ నెట్ వర్క్ అక్రమ త్రవ్వకాలపై చర్యలు తీసుకోండి



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**కంబదూరు ,డిసెంబర్ 6, ప్రభాతవార్త**

కంబదూరు మండలంలోనీ పలు గ్రామాల్లో ఆర్ అండ్ బి,పంచాయతీ రాజ్ శాఖ నిధులతో నిర్మించిన రోడ్లను ఎలాంటి అనుమతులు లేకుండా ఓ కంట్రాక్టర్ పబ్లిక్ రోడ్లను ధ్వంసం చేసి, కేబుల్ నెట్ వర్క్ కోసం మట్టి తవ్వకాలు చేపట్టి అటు రాష్ట్ర ఖజనాకు నష్టం కల్గించి,ఇటు ప్రయాణానికి అసౌకర్యానికి గురి చేసి ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కంబదూరు జడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు,వైకాపా నాయకులు రాళ్ల అనంతపురం భీమేష్ లు సోమవారం మండల తహసీల్దారు బాలకిషన్ కు అర్జీ రూపంలో పిర్యాదు చేశారు.రాష్ట్ర సరిహద్దు రోడ్డు ప్రక్కన నెట్ వర్క్ కేబుల్ కోసం మట్టి తవ్వకాలు జరుపుతుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని,ఈ విషయంలో ఆర్ అండ్ బి అధికారులు ,పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి ప్రజోపయోగ దృష్ట్యా చర్యలు తీసుకుని ,పనులను నిలుపుదల చేయాలని వినతిపత్రం మూలంగా పిర్యాదు చేశారు.లేనిపక్షంలో వైకాపా తరఫున,మండల ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి పూనుకుంటామని వారు హెచ్చరించారు. రాజగోపాల్,చెన్నయ్య,కదిరిదేవరపల్లి గొల్ల హానుమంత రాయుడు, కంబదూరు వార్డు మెంబర్ రాజు,పేదయ్య,రాంపురం ముత్యాలు ,వైసి పల్లి దుర్గేష్ తదితరులు వినతిపత్రాన్ని సమర్పించిన వారిలో ఉన్నారు.

## రికార్డులను పరిశీలించి మాకు న్యాయం చేయండి



తాసిల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న మహమ్మద్ కుటుంబీకులు

**రొద్దం జనవరి 6 ప్రభాతవార్త**

నిరుపేదలైన మాకు 1959 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మా కుటుంబ పెద్దలు చిన్న మహమ్మద్ సాబ్ కు రొద్దం పొలం 16613 విస్తీర్ణం గల (4.85) ఎకరాల వ్యవసాయ భూమిని మంజూరు చేశారు అప్పటినుండి వ్యవసాయం చేసు కుంటూ జీవనం సాగిస్తున్నామని రెండు నెలల క్రితం రొద్దం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మా పొలంలో గుంతలు తీసి మొక్కలు నాటడం జరిగింది మా పొలాన్ని అన్యాయంగా ఆక్రమించుకొని మాపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని రికార్డులను పరిశీలించి తమకు న్యాయం చేయాలని సోమవారం తాసిల్దార్ నాగేంద్ర కు వినతిపత్రాన్ని అందించారు ఈ సందర్భంగా చిన్న మహమ్మద్ సాబ్ కుటుంబీకులు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మా పెద్దలకు పూర్వం అప్పటి ప్రభుత్వం పట్టా భూమిని మంజూరు చేశారని ఓ వ్యక్తి మా భూమిలో గుంతలు తవ్వి మొక్కలు నాటాడని మాకు సమాచారం తెలిసిన వెంటనే అక్కడికి వెళ్లి మా పట్ట భూమిలో కి రావడం ఏంటని ప్రశ్నిస్తే ఇది నా భూమి రికార్డులన్నీ తమ పేరు మీద ఉన్నాయని మాపై దౌర్జన్యం చేస్తున్నాడని తెలిపారు రొద్దం ఎస్సై స్టేషన్కు పిలిపించి మాపై దురుసుగా ప్రవర్తించాడని నిజా నిజాలు తెలుసుకోకుండా నేను వికలాంగుడు అని చూడకుండా అగౌరపరిచాడని మాజీ కోఆప్షన్ మెంబర్ షరీఫ్ ఆవేదన వ్యక్తం చేశాడు రికార్డులను పరిశీలించి నివేదికను తయారుచేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం అప్పటిదాకా ఆ భూమిలోకి ఎవరు వెళ్లకూడదని తాసిల్దార్ నాగేంద్ర తెలియజేశాడు

## ఎమ్మెల్యే సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు



లింగా శ్రీధర్‌నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు

**రామగిరి, జనవరి 6 ప్రభాతవార్త**

రామగిరి మండల తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్‌నాయుడు పుట్టిన రోజు సందర్భంగా రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత చేతులు మీదుగా కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌నాయుడుకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ కూడా స్వీట్ తినిపించి అతనికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆధార్‌కేంద్రం లేని మండల కేంద్రం

**అగళి, జనవరి 6 ప్రభాతవార్త**

పేరుకు మండల కేంద్రం కానీ, అక్కడ కనీసం ఆధార్ కేంద్రం సైతం లేని పరిస్థితి. ఉన్న ఆధార్ కేంద్రాన్ని ఇతర పంచాయితీకి బదిలీ చేయడంతో గత రెండు నెలల క్రితం ఇతర మండల కేంద్రానికి ఆధార్ కేంద్రాన్ని బదిలీ చేశారు. ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో విద్యార్థులు ఆధార్ కార్డులో ఆదార్ అప్‌డేట్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఆధార్ కార్డులో పేర్లు తప్పులుగా ఉండటం, పుట్టిన తేదిలో తప్పులు దొర్లడంతో వాటిని అప్‌డేట్ చేసుకోవడానికి, కొత్త ఆధార్‌కార్డులు తీసుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి. ఆధార్ కేంద్రం లేని కారణంగా ఆధార్ అప్‌డేట్ కోసం కర్ణాటక రాష్ట్రం శిర, మధుగిరి, బరుగూరు, తుమకూరు, కొరిటిగెర లాంటి ప్రాంతాలకు లేదా, వట్టేబెట్టకు వెళ్లాల్సిన పరిస్థితి. ఇది ఎంతో వ్యయ ప్రయాసాలతో కూడుకున్న పని. అందుకు ఉన్నతాధికారులు చొరవ తీసుకుని మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అట్టడుగువర్గాల అభ్యున్నతికి కృషి చేయండి

రాష్ట్ర వాల్మీకీ, బోయ కార్పొరేషన్ నూతన కార్యవర్గ సభ్యులకు కాలవ సూచన



కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన జనసేన ఇన్చార్జ్ కరేగౌడ మంజునాథ్‌ను సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ , హనుమంతరెడ్డి

**రాయదుర్గం రూరల్, జనవరి 06 ప్రభాతవార్త:**

వెనుకబడ్డ వాల్మీకీ, బోయ సామాజికవర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. విజయవాడలోని వెనుకబడ్డ తరగతుల సంక్షేమ భవన్లో సోమవారం వాల్మీకీ, బోయ, కురుబ రాష్ట్ర కార్పొరేషన్ నూతన కార్యవర్గ సభ్యులచే ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వాల్మీకీ-బోయ కడుపేదరికంలో దుర్భరమైన జీవితాన్ని అపుభవిస్తున్నారని ఆవేదన చెందారు. వారి జీవితాల్లో వెలుగులు నింపుతూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి చెయూతనివ్వాలని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు, యువనేత లోకేష్ బాబులకు తమపై ఉన్న ప్రత్యేక అభిమానం, విశ్వాసముతో రాష్ట్ర పదవులకు ఎంపిక చేశారన్నారు. ప్రతి సభ్యులు తమ పట్ల విధులపట్ల అంకితభావంతో పనిచేసి మనపై ఉంచిన నమ్మకాన్నితప్పక నిలబెట్టాలన్నారు. వాల్మీకీ, బోయ సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలనే దశాబ్దాల ప్రతి పాదన పై చంద్రబాబు నాయకత్వంలోని గత టీడీపీ ప్రభుత్వంలోనే రాష్ట్ర అసంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి నివేదించారని గుర్తు చేశారు. ఆ తరువాత అధికారంలో వచ్చిన జగన్ ప్రభుత్వం ప్రాంతాల వారిగా చిచ్చుపెట్టి ఈ ప్రతిపాదన తొక్కిపెట్టిందని విమర్శించారు. నేడు కేంద్రంలో, రాష్ట్రంలోనూ ఎన్డీఏ బలపర్చిన కూటమి పార్టీలే అధికారంలో ఉన్నందున ఎస్టీల్లో చేర్చాలనే న్యాయమైన సమస్యపై తప్పక సానుకూల నిర్ణయం లభించే వీలుందన్నారు. సభ్యులు ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్ళి సఫలీకృతమైయ్యేలా చేస్తారనే ఆశాభావం వ్యక్తపరిచారు.

## మామిడి పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ పై రైతులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్

**రాయదుర్గం రూరల్, జనవరి 06 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఆవులదట్ల గ్రామంలో మామిడి పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు మరియు ప్రస్తుతం మామిడిలోని పూత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఉద్యాన శాస్త్రవేత యుగంధర్ సోమవారం రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూవ్వు మొగ్గలు ఏర్పడడం డిసెంబర్ మాసంలో గమనిస్తామని, కాబట్టి పూత మొగ్గ రావడానికి 0.52.34 మందును మూడు గ్రాములు, సూపర్ కాన్ఫిడర్ 0.5ఎంఎల్, ఆగ్రోమిన్ మాక్స్ 3జిఎం, భావిష్టిన్ 1జిఎం చొప్పున లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలన్నారు. మందులు పిచికారి చేసిన పూతలు రాకపోతే డిసెంబర్ 15తర్వాత డబుల్ వన్‌ఎంఎల్ విపుల్ 3ఎంఎల్ కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. లేదంటే 10లీటర్ల నీటికి ప్లానో ఫిక్స్ 3ఎంఎల్, సైటు జైన్ 20ఎంఎల్ కలిపి పిచికారి మరియు బూడిదగులు తేనే మంచు పురుగు వ్యాపిస్తుంటాయని, రెండింటిని కంట్రోల్ చేసుకోవడానికి 1.5గ్రామెసిఫేట్ 2.5జీఎం, మ్యాన్‌కు జబ్/0.4ఎంఎల్ ఇమిడ క్లోప్రిడ్ 1జీఎం కార్బన్ డైజిమ్ లేదా 1ఎంఎల్ డ్రిఫ్ నోనోజోల్ ఏదైనా ఒకటి లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకున్నట్లయితే సమర్థవంతంగా నివారించుకోవచ్చని తెలిపారు. అనంతరం రాయదుర్గం ఉద్యాన అధికారిని మౌనిక ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఉద్యాన శాఖ అమలు చేసే పథకాలలో ప్రస్తుతం ఇప్పుడు ఎస్సీ ఎస్టీకి సంబంధించిన టార్గెట్స్ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. శాస్త్రవేత్త యుగంధర్, ఉద్యాన అధికారిని మౌనిక, రాయదుర్గం ఆర్ఎస్‌కే సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంపివి వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



అవగాహప కల్పిస్తున్న మలేరియూ సబ్ యునిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్

**రాయదుర్గం టౌన్, జనవరి 06 ప్రభాతవార్త:**

చైనాలో గుర్తించిన మరో కొత్త వైరస్ హెచ్ ఎం పి వి హ్యూమన్ మెటా న్యూమో వైరస్ కి సంబంధించి ఎవరూ భయపడాల్సిన అవసరము లేదని కానీ అప్రమత్తంగా ఉండి కోవిడ్ సమయంలో తీసుకున్న జాగ్రత్తలనే పాటిస్తే ఈ వైరస్ నుండి రక్షణ పొందవచ్చని మలేరియా సబ్ యునిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలియజేశారు. స్వచ్ఛ రాయదుర్గం-స్వస్థ రాయదుర్గం భాగంగా 13వ వార్డు, 2వ సచివాలయం పరిధిలో వారు మాట్లాడుతూ ఎచ్‌ఎంపివి చెందిన ఈ వైరస్ కరోనా వైరస్ తరహాలోనే ఒకరి నుండి మరోకరికి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా సంక్రమిస్తుందని, చిన్నపిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారిపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. హెచ్‌ఎంపివి సోకిన వారికి సాధారణ జలుబు, దగ్గు, ముక్కు దిబ్బెడ, ముక్కు కారడం, గొంతు నొప్పి, శ్వాస సంబంధిత సమస్యలతో పాటు తీవ్రమైనప్పుడు న్యూమోనియా, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలకు కూడా ఇది దారి తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శాంతకుమారి, లక్ష్మీనరసమ్మ, శానిటేషన్ సెక్రటరీ క్రిష్టమూర్తి, హెల్త్ సెక్రటరీలు విజయలక్ష్మి, సరళబాయి, నాగమణి, తులసి, సునీత, ఆశా కార్యక్తలు మారెక్కా, ఉమ, గౌరీ, పద్మ, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బి.వి శేషాద్రి కేసును సీబీఐ విచారణ చేపట్టాలి



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 06 ప్రభాతవార్త**

మరణించిన సీనియర్ న్యాయవాది బి.వి శేషాద్రి కేసును సీబిఐ చేత విచారణ చేపట్టాని కళ్యాణదుర్గం బార్ అసోషియోషన్ న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం పట్టణంలో కళ్యాణదుర్గం బార్ అసోషియోషన్ ఆధ్వర్యంలో స్థానిక సివిల్ కోర్టు నుండి టి.కూడలి మీదుగా గాంధీ చౌక్ వరకూ ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో మరణించిన అడ్వకేట్ కేసును సీబిఐకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియోషన్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీనియర్ డిఎంఇ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సీనియర్ డిఎంఇ

**గుత్తి, జనవరి 6 ప్రభాతవార్త**

గుత్తి రైల్వే డీజిల్‌షెడ్‌లోని మీటింగ్ హాల్‌లో సోమవారం గుత్తి కోట సంరక్షణ సమితి 2025 క్యాలెండర్‌ను సీనియర్ డిఎంఇ ప్రమోద్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుత్తికోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్‌చౌదరి మాట్లాడుతూ గత 7 సంవత్సరాల నుండి గుత్తికోట సంరక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుత్తికోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ నిరంతర పోరాటంలో రైల్వే అధికారులు సహకారం అందించాలన్నారు. గుత్తి రైల్వేస్టేషన్ సమీపంలోని శ్రీగౌతమేశ్వరస్వామి ఆలయం రహదారి కోసం అండర్ వే బ్రిడ్జికి బడ్జెట్ కేటాయించాలని అలాగే గుత్తి పట్టణంలోని మాల్టన్‌స్మిత్ హైస్కూల్‌లో చెరువుకట్ట వైపు రైల్వేట్రాక్ వెళుతున్నందున అక్కడ ఒక ప్రొటెక్షన్ వాల్ ఏర్పాటు చేయాలని సీనియర్ డిఎంఇకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తికోట సంరక్షణ సమితి గౌరవాధ్యక్షులు వెంకటరామిరెడ్డి, గౌరవసహాదారులు సూర్యనారాయణరెడ్డి, బాబాసాహెబ్, చరిత్ర అధ్యాపకులు రమేష్, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి, సంరక్షణ సమితి సాంస్కృతిక విభాగం కన్వీనర్ జ్ఞానశేఖర్, సమితి ఉపాధ్యక్షులు కరిడికొండ సుధాకర్‌నాయుడు, యువజన సమితి కన్వీనర్ హెచ్‌ఎం జిలాన్, శ్రీగౌతమేశ్వర ఆలయం కమిటీ సభ్యులు కాలేశ్వరరావు, విక్రమ్, కార్మిక సంఘం నాయకులు, సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ధరలపై ప్రజాభిప్రాయ సేకరణ



మాట్లాడుతున్న ట్రాన్స్‌కో డిఇ సాయిశంకర్

**గుత్తి, జనవరి 6 ప్రభాతవార్త**

2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిత వార్షిక ఆదాయం, అవసరాలు, ధరల పట్ల బహింగ ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రాజశేఖర్, డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సాయిశంకర్ తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 7,8,10 తేదీల్లో స్థానిక విద్యుత్ డివిజన్ కార్యాలయంలో వీడియోకాన్ఫరెన్స్, వ్యక్తిగతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుం దన్నారు. కావునా వినియోగదారులు తమ అభిప్రాయాలను అభ్యంతరాలను తెలపాల్సిందిగా ఆయన కోరారు.

## వార్త క్యాలెండర్లు ఆవిష్కరించిన ఎస్సై ఈశ్వరయ్య



వార్త క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎస్ఐ తదితరులు

**గుమ్మఘట్ట, జనవరి 06 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఎస్సై ఈశ్వరయ్య వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై ఈశ్వరయ్య మాట్లాడుతూ ముఖ్యంగా వార్త పత్రిక యాజమాన్యంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ తెలుగు జాతీయ వార్తపత్రిక అను దినం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల పక్షాన, ప్రతి అక్షరం ఉపయోగకరంగా ఉంటున్న వార్త దినపత్రికను అభినందించడం జరిగింది.

## ప్రమాదాల నివారణపై ఎస్సై అవగాహన



గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి

**డి.హీరేహాళ్, జనవరి 06 ప్రభాతవార్త**

తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు నివారించి జీవితాలు బుగ్గిపాలు కాకుండా కాపాడుకోవడం తమ చేతుల్లోనే ఉందని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం రాత్రి డి.హీరేహాళ్ మండలంలోని జాజరకల్లు గ్రామంలో ఆయన తన సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలతో గ్రామసభ నిర్వహించి రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్, నేరాల నివారణకు సీసీ కెమరాలు ఏర్పాటు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించి పలు జాగ్రత్తలను తెలియజేశారు.

## అర్ధరాత్రి పోలీసులు విస్తృత తనిఖీలు



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

**డి.హీరేహాళ్, జనవరి 06 ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తన సిబ్బందితో ఆదివారం అర్ధరాత్రి కర్ణాటక సరిహద్దున జాతీయ ప్రధాన రహదారి పై ఓబుళాపురం చెక్‌పోస్టు వద్ద విస్తృత తనిఖీలు చేపట్టారు. ఎస్సై అందించిన వివరాల మేరకు డి.హీరేహాళ్ మండలంలోని చెక్‌పోస్టు సమీపంలో కర్ణాటక సరిహద్దున బళ్ళారి నుండి బెంగళూరుతో పాటు కర్ణాటక, తమిళనాడు, వివిధ రాష్ట్రాలకు వెళ్లే వాహనాలు తనిఖీ చేపట్టినట్లు ఆయన తెలిపారు. అధిక లోడుతో వెళ్తున్న వాహనాలతో పాటు నిబంధనలు పాటించని 14 వాహనాలకు జరిమానా విధించినట్లు ఆయన చెప్పారు. సీటు బెల్టు ధరించిన నాలుగుచక్రాల వాహనదారులు నలుగురికి జరిమానా విధించడం జరిగిందన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఇద్దరిని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## ఎలుకల మందు సేవించి వృద్ధురాలు ఆత్మహత్య

**విడపనకల్లు, జనవరి 6 ప్రభాతవార్త**

మోకాళ్లనొప్పులు, కీళ్ల నొప్పులు, అరికాళ్లల్లో మంటలతో తీవ్రంగా బాధపడుతున్న ఓ వృద్ధురాలు ఎలుకల మందు సేవించి ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాదకర సంఘటన మండలంలోని వేల్పుమడుగు గ్రామంలో చోటు చేసుకుంది. మంగలి సుంకమ్మ (71) గత కొన్ని సంవత్సరాలుగా అరికాళ్లల్లో మంటలు, మోకాళ్లనొప్పులు, కీళ్లనొప్పులతో బాధపడుతుండేది. దీంతో ఆమె శారీరకంగా నొప్పి మాత్రమే కాక మానసిక ఒత్తిడికి కూడా లోనైంది. ఆదివారం ఇంటిలో ఎవరూలేని సమయంలో ఆమె ఎలుకల మందు సేవించింది. వాంతులు చేసుకుంటున్న ఆమెను గమనించిన ఇంటి పక్కన వారు విషయం తెలుసుకుని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేశారు. అయితే పరిస్థితి విషమించి సోమవారం ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సంఘటనపై కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఖాజాహుస్సేన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## మట్టి తవ్వకాలు, అక్రమ రవాణాపై హంద్రీనీవా అధికారులు ఆరా

-ప్రధాన కాలువ గట్లవద్ద ఆగిన తవ్వకాలు, మట్టి రవాణా


ఉరవకొండలో రెచ్చిపోతున్న మట్టి దొంగలు..!

వార్తలో సోమవారం వెలువడిన ప్రత్యేక కథనం

**వార్త ప్రభావం**

**ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త**

ఉరవకొండ మండలంలోని చిన్న ముష్టూరు, ఇంద్రావతి, మోపిడి గ్రామాలవద్ద హంద్రీనీవా ప్రధాన కాలువ మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా వ్యాపారంపై హంద్రీనీవా అధికారులు ఆరా తీశారు. “ఉరవకొండలో రెచ్చిపోతున్న మట్టి దొంగలు..!” అన్న శీర్షికన సోమవారం ‘వార్త’లో హం ద్రీనీవా మట్టి వ్యాపారంపై ప్రత్యేక కథనం వెలువడటంతో హంద్రీనీవా అధి కారులు స్పందించారు. ఉన్నతాధి కారుల ఆదేశాలతో ఉదయం ఉరవకొండకు వచ్చిన హంద్రీనీవా అసిస్టెంట్ ఇంజనీర్ ఒకరు మట్టి తవ్వకాలకు వినియోగిస్తున్న జేసీబీలు, ట్రాక్టర్లు ఎవరివి, మట్టిని ఎవరికి, ఎలా విక్రయిస్తున్నారన్న విషయమై పోలీసులతో ఆరా తీసినట్లు తెలిసింది. కాగా ‘వార్త’లో ప్రత్యేక కథనం వెలువడటంతో నిత్యం మూడు పూలు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతూ వస్తున్న హంద్రీనీవా మట్టి తవ్వకాలు, అక్రమ రవాణా వ్యాపారులు సోమవారం తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. హంద్రీనీవా అధికారులు తూతూమంత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులుపుకోకుండా పకడ్బందీ చర్యలు చేపట్టి మట్టి తవ్వకాలు జరిపే ప్రొక్లెయినర్లు, రవాణా చేసే ట్రాక్టర్లు, ట్రక్కులను సీజ్ చేసి వ్యాపారులపై కేసులు పెట్టాలని రైతులు కోరుతున్నారు. లేనిపక్షంలో హంద్రీనీవా కాలువ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన ఐటీఐ ఒప్పంద ఉద్యోగులు

-ఉద్యోగాలు క్రమబద్ధీకరించి, వయోపరిమితి పెంచాలని వినతి



రాష్ట్ర ఆర్థిక మంత్రితో ఐటీఐ ఒప్పంద ఉద్యోగులు

**ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త**

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను ప్రభుత్వ ఐటీఐ ఒప్పంద ఉద్యోగులు కలిసారు. ప్రభుత్వ ఐటీఐ/డీఎల్‌టీసీ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెలగపూడిలోని సచివాలయంలో మంత్రిను మర్యాదపూర్వకంగా కలిసిన ఒప్పంద ఉద్యోగులు వివిధ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. తమ ఉద్యోగాలను క్రమ బద్ధీకరించి వయోపరిమితిని పెంచాలని విన్నవించారు. మంత్రిను కలిసిన వారిలో ప్రభుత్వ ఐటీఐ/డీఎల్‌టీసీ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కిషోర్ కుమార్, కార్యదర్శి దుర్గాప్రసాద్, ఉప కార్యదర్శి శ్రీకాంత్ ఉన్నారు.

## ఉరవకొండ నియోజకవర్గంలో 2,24,935 మంది ఓటర్లు

-ఎస్ఎస్ఆర్-2025 ఫైనల్ రోల్ పబ్లికేషన్ జాబితా విడుదల చేసిన కలెక్టర్



ఎస్ఎస్ఆర్-2025 ఫైనల్ రోల్ పబ్లికేషన్ జాబితాను అందుకొంటున్న దృశ్యం

**ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త**

ఉరవకొండ నియోజకవర్గంలో 260 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్ల సంఖ్య 2,24,935కు చేరింది. గత ఏడాది ఆగస్టు నుండి ఎస్ఎస్ఎస్-2025 (స్పెషల్ సమ్మరీ రివిజన్) ప్రారంభంకాగా అక్టోబర్ ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ జరుగగా సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఓటర్ల జాబితా ఫైనల్ రోల్ పబ్లికేషన్ జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉరవకొండ తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ సి.వరప్రసాద్ వివరాలను వెల్లడించారు. మొత్తం ఓటర్లలో పురుష ఓటర్లు 1,10,832 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,14,075 మంది, థర్డ్ జండర్ ఓటర్లు 28 మంది ఉన్నారు. ఉరవకొండ మండలంలో 69,163 మంది ఓటర్లు ఉండగా పురుషులు 33,481 మంది, మహిళలు 35,674 మంది, థర్డ్ జండర్స్ 8 మంది ఉన్నారు. వజ్రకరూరు మండలంలో 43,652 మంది ఓటర్లు ఉండగా పురుషులు 21,710 మంది, మహిళలు 21,937 మంది, థర్డ్ జండర్స్ 5 మంది ఉన్నారు. విడపనకల్లు మండలంలో 44,359 మంది ఓటర్లు ఉండగా పురుషులు 22,182, మహిళలు 22,169, థర్డ్ జండర్స్ 8 మంది ఉన్నారు. బెలుగుప్ప మండలంలో 35,440 మంది ఓటర్లు ఉండగా పురుషులు 17,476 మంది, మహిళలు 17,964 మంది ఉన్నారు. కూడేరు మండలంలో 32,321 మంది ఓటర్లు ఉండగా పురుషులు 15,983 మంది, మహిళలు 16,331 మంది, థర్డ్ జండర్స్ 7 మంది ఉన్నారు. కాగా మొత్తం ఓటర్లలో పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య 3,243 అధికంగా ఉండటం విశేషంగా చెప్పాలి.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నీలాస్వామి



డైరెక్టర్ నీలా స్వామిని సన్మానిస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం.జనవరి.6. ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు గారి సూచనల సహకారంతో విజయవాడ గొల్లపూడి బిసి సంక్షేమ భవన్లో నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకార్ణ చేసిన నీలాస్వామి గారు ఈ సందర్భంగా బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములుగారు, కంబదూరు సురేంద్ర, కోనాపురం మల్లికార్జున మాజీ ఎంపీపీ వన్నూరు స్వామి, క్లస్టరు ఇన్చార్జిలు1 2 ఓబులేసు నాగరాజు, పలువురు నాయకులు కలిసి శాలువా కప్పి సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నాగిరెడ్డి, భైరవానితిప్ప కమిటీ అధ్యక్షుడు కురి మల్లికార్జున, డీలర్ కేశవర్ధన్ గౌడ్,గోళ్ళ రాము, చిదానంద, మల్లికార్జున గోళ్ళ పరుశురాం,రామకృష్ణ, రామాంజనేయులు, శివానంద, నారాయణస్వామి శెట్టూరు కురుబ సంఘం అధ్యక్షుడు నాగరాజు, వేపులపర్తి వెంకటేశులు, ఐ టిడిపి చాంపియన్ బజ్జన్నగౌడ, శివలింగమూర్తి, నాగరాజు, వీరేస్, అనీల్, హనుమంతరాయ, తదితరులు పాల్గొన్నారు.

08ATP06_08ATP06.qxd 06-01-2025 PM 11:19 Page 1



## నియోజకవర్గ ఓటర్ల జాబితా విడుదల



ఓటర్ల జాబితా చూపుతున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

**హిందూపురం టౌన్ జనవరి 06**

ప్రభాతవార్త హిందూపురం నియోజకవర్గం తుది ఓటర్ల జాబితాను సోమవారం హిందూపురం తాసిల్దార్ వెంకటేశ్వర్లు కార్యాలయంలో విడుదల చేశారు హిందూపురం రూరల్ వ్యాప్తంగా పురుషులు 21,303 మంది, స్త్రీలు 21,245 మంది, ఇతరులు ఇద్దరు మొత్తం 42,550 మంది ఉన్నారు హిందూపురం అర్బన్ పరిధిలో పురుషులు 64,877 మంది, స్త్రీలు 65,145 మంది ఇతరులు 14 మంది ఉన్నారు చిలమత్తూరు మండలంలో పురుషులు 20,958 మంది స్త్రీలు 20,984 మంది ఇతరులు ఇద్దరు ఉన్నారు లేపాక్షి మండల వ్యాప్తంగా పురుషులు 18,023 మంది, స్త్రీలు 17,839 మంది ఒకరు ఉన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా పురుషులు 1,25,161 మంది స్త్రీలు 1,25,213 మంది ఇతరులు 19 మంది మొత్తం కలిపి నియోజకవర్గ వ్యాప్తంగా ఓటర్ల సంఖ్య 2,50,393 మంది ఉన్నట్లు తాసిల్దార్ తెలిపారు గ్రామపంచాయతీల వారిగా పంచాయతీ కార్యాలయంలో ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తామని తాసిల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమర్ సిబ్బంది ఉన్నారు

## ఆరోపణలు అవాస్తవం : టిడిపి నాయకులు



మాట్లాడుతున్న చంద్రమోహన్ తదితరులు

**హిందూపురం, జనవరి 6 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్ పై మోతుకపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి స్వార్థంతో చేసిన ఆరోపణలు అవాస్తమని నాయకులు రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, చంద్ర, గోపాల్ రెడ్డి తదితరులు తీవ్రంగా ఖండించారు. సోమవారం టిడిపి పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్ కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నేర చరిత్ర కలిగిన ఆ వ్యక్తి సోషల్ మీడియా, ఒక పత్రికలో చేసిన వ్యాఖ్యలు తప్పుడు ఆరోపణలని మండిపడ్డారు. చంద్రమోహన్ యాదవ్ ఎదుగుదలను చూసి ఓర్వలేక తమ నాయకుని రాజకీయ ప్రత్యర్థులతో చేతుల కలిపి ఈ తరహా బురద జల్లుతూ ఉన్నారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ పిఎ ఎవరో కూడా తెలియకుండా విమర్శలు చేయడం వారి మూర్ఖత్వానికి నిదర్శనమని, సిగ్గుచేటు అని విమర్శించారు. గతంలో గ్రామంలో పీర్ల పండుగ జరగకుండా అడ్డుపడింది ఎవరో ప్రజలందరికీ తెలుసు అన్నారు. చట్టపరంగా అతనిపై, అతనికి సహకరించిన వారిపై చర్యలు తీసుకుంటామని చంద్రమోహన్ యాదవ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## జాతీయ రహదారి రోడ్డు అభివృద్ధికి ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్ భూమి పూజ



లింగదహల్లి భూమి పూజ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేష్

**పావగడ, జనవరి 6 ప్రభాతవార్త**

కుమట కోడిమడుగు జాతీయ రహదారి అభివృద్ధికి సోమవారం స్థానిక ఎమ్మెల్యే హెచ్ఎంవి.వెంకటేష్ లింగదహల్లిలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారి అథారిటీ నుంచి ఐదుకోట్ల రూపాయల నిధులు విడుదలైనట్లు తెలిపారు. దీనితో చెళికెర జాతీయ రహదారి అభివృద్ధికి పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతగా చేయాలని సూచించారు. తాలూకాలోని రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పావగడ మున్సిపల్ మాజీ అధ్యక్షులు శంకర్‌రెడ్డి, కెపిసిసి మెంబర్ కెఎస్ పాపణ్ణ, వదనకల్లు గ్రామ పంచాయితీ అధ్యక్షుడు శ్రీరామప్ప తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం

**కొత్తచెరువు జనవరి 6 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను ఈనెల 6 తేదీ నుంచి 8 తేదీ వరకు మూడు రోజులు పాటు పెన్షన్ల పున పరిశీలన ప్రక్రియ చేయనున్నట్లు ఎంపీడీవో నటరాజ్ తెలిపారు సోమవారం కొత్తచెరువు మండల కేంద్రంలో ఉన్నసచివాలయం 1 పరిధిలో నాలుగు పెన్షన్లు, సచివాలయం 2 పరిధిలో 9 పెన్షన్లు, సచివాలయం 3 పరిధిలో 12 పెన్షన్లు, లను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెల్ఫేర్ అసిస్టెంట్లు ,డిజిటల్ అసిస్టెంట్ లు ఏఎన్ఎంలు పెన్షన్ దారుల స్వగృహాలకు వెళ్లే అధికారులు వెళ్లి వారి యొక్క ఆరోగ్య పరిస్థితి లు, హెల్త్ సర్టిఫికెట్లు పునః పరిశీలన చేయడం జరిగిందని అధికారులు తెలిపారు అలాగే నేడు ఏడో తేదీ మంగళవారం కొత్తచెరువు సచివాలయం 4, లో11 పెన్షన్లు, కే .లో చర్ల లో పంచాయితీ 6, బైరాపురం పంచాయతీలో 4 పెన్షన్లను అధికారులు పరిశీలించనున్నారు అలాగే ఎనిమిదో తేదీ బుధవారం కే నాగిరెడ్డిపల్లి లో 6 పెన్షన్లు, తలమర్ల లో11 పెన్షన్లు మీర్జాపురం లో 5 పెన్షన్లు ఆ వివిధ శాఖ అధికారులు పెన్షన్లను పునః పరిశీలన తో( వెరిఫికేషన్) చేయనున్నారు. మొదటి మూడు రోజులు పాటు జరిగే వెరిఫికేషన్ ప్రక్రియలో మొత్తం 68 పెన్షన్లు అధికారులు పరిశీలన చేయనున్నారు.

## ఇంద్రావతి రోడ్డు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టండి

**ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త**

ఇంద్రావతి గ్రామ రోడ్డు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని ఇంద్రావతి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ ఓబులేసు సోమవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఇంద్రావతి ఓబులేసు విలేఖరులతో మాట్లాడుతూ ఉరవకొండ పట్టణ శివార్లలో ఇంద్రావతి గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఆనుకొని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ వెంచర్ల సరిహద్దు రాళ్ళు పాతారన్నారు. ప్లాట్ల విక్రయాలు జరిగి రోడ్డు స్థలంలో నిర్మాణాలు జరిగి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడక ముందే పంచాయతీరాజ్‌శాఖ అధికారులు స్పందించాలన్నారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం రోడ్డు ఎన్ని అడుగులు ఉందో తేల్చి పాతిన రాళ్ళను తొలగించి కొత్తగా ఎవరూ రోడ్డు స్థలంలో రాళ్ళు పాతకుండా అక్కడ హెచ్చరికల బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక అధికారుల్లో చలనం లేకపోతే జిల్లా కలెక్టర్‌ను గ్రామస్థులతోపాటు వెళ్లి కలిసి సమస్యను వివరిస్తామన్నారు.

## బాధ్యతగా పని చేసి నాణ్యమైన పరిష్కారం చూపాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

**పుట్టపర్తి, (కలెక్టరేట్), జనవరి 06, ప్రభాతవార్త**

అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా పనిచేసి నాణ్యమైన పరిష్కారం చూపాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి, పి జి ఆర్ ఎస్, రెవిన్యూ సదస్సులు, వివిధ కోర్టు కేసులు, కేంద్ర, రాష్ట్ర, ఎస్సీ, ఎస్టీ, కమిషన్ నుంచి వచ్చిన వినతలు, పలు రెవెన్యూ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డిఓ లను, ఎమ్మార్వోలను ఆదేశించారు, ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ. జాతీయ ఎస్టీ కమిషన్ నుంచి, ఎస్సీ కమిషన్ నుంచి , అలాగే రాష్ట్ర, ఎస్సీ కమిషన్ నుంచి, ఎస్టి కమిషన్ నుంచి వచ్చిన వినితులను సమగ్రంగా క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు, వీటిలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భారత ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల (దౌర్జన్యాల నిరోధక) (సవరణ) రూల్స్, 2016 వెలుగులో, సవరించిన నిబంధనలను రాష్ట్రంలో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ, ఆమేరకు త్వరితగతిన పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని అధికారులు ఆదేశించారు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారాఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. భూ సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు, మండల సర్వేయర్లు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారథి, ల్యాండ్ సర్వే సహాయ సంచాలకులు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌లో 41 ఫిర్యాదులు




ఫిర్యాదులు స్వీకరిస్తున్న అడిషనల్ ఎస్‌పి ఎ.శ్రీనివాసులు

**పుట్టపర్తి, జనవరి 06, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో 41 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు పాల్గొనిజిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో ఆయన నేరుగా మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని, వెంటనే సమస్య పరిష్కారించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆన్లైన్ మోసాలు ,భూ సమస్యలు, భార్యాభర్తల గొడవలు అత్తారింటి వేధింపులు, తదితర సమస్యలపై మొత్తం 41 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీతో పాటు లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి , ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకుండా నిరోధించడం మనందరి బాధ్యత



విద్యార్థినులకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**బుక్కపట్నం, జనవరి 06, ప్రభాతవార్త**

సమాజంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించడం మనందరి బాధ్యత అని దాత ఫౌండేషన్ స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిధి ఆర్.ఆర్.రాజు పేర్కొన్నారు. సోమవారం బుక్కపట్నంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అంశంపై విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను అడవులను రక్షించి పర్యావరణాన్ని కాపాడవలసిన అవసరం మనకు ఉందని, ప్లాస్టిక్ వాడకం పట్ల జరుగుతున్న అనర్థాలను పాఠశాల విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు చెన్న కృష్ణారెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు

## త్రైత సిద్ధాంత భగవద్గీతపై విస్తృత ప్రచారం

-ఇంటింటి ప్రచారం చేసిన ప్రబోధ సేవా సమితి

**ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త**



త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక సోమవారం ఉరవకొండ పట్టణంలోని లక్ష్మిన రసింహ కాలనీలో విస్తృతంగా ప్రచారం చేసింది. వేదిక ఉరవకొండ కమిటీ సభ్యులు ఇంటింటికీ వెళ్లి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీతను రాబోయే ఉత్తరాయణం, బోగి, సంక్రాంతి పండుగల విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా వేదిక ఉరవకొండ కమిటీ అధ్యక్షుడు రామాంజినేయులు మాట్లాడుతూ భగవద్గీత జ్ఞానం ప్రకారం 'క్రాంతి' అంటే తిరుగుబాటు అని 'సంక్రాంతి' అంటే మనిషిలోని దుర్గుణాలుపై తిరుగుబాటు అని, సుఖ భోగ వాంఛలను అగ్నికు ఆహుతి చేయాలని 'బోగి' మంటలు అనే అగ్నిలో కోరికలు, సకల కర్మలు కాల్చివేసేందుకు గుర్తు అని అందరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎల్లమ్మ, ఉమాదేవి, సువర్ణ, లక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## బిసి వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతి అవినీతిపై చర్యలు తీసుకోండి

- గ్రీవెన్సలో కలెక్టర్‌కు పిఎస్‌యు నాయకుల వినతిపత్రం



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న పిఎస్‌యు నాయకులు

**పుట్టపర్తి (కలెక్టరేట్), జనవరి 06, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లాబీసీ వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతి అవినీతికి పాల్పడుతున్నారని, ఆమెపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పియుసి నాయకులు సోమవారం గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిగా పనిచేయుచున్న శ్రీమతి నిర్మల జ్యోతి అవినీతికి హద్దు అదుపులేకపోతున్నదని, సత్యసాయి జిల్లా పరిధిలోని వార్డన్లను బెదిరించి లక్షల రుపాయలు దండుకున్నారని ఆరోపించారు. ఎబిసి డబ్ల్యూఓను ఏర్పాటుచేసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించుచున్నారని, ఒక్కొక్క హెచ్‌డబ్ల్యూఓ వర్కర్ బదిలీ, డిప్యుటేషన్, ఇన్ చార్జులకు రూ.50000/ నుండి రూ.1,50,000/ వరకు వసూలు చేసియున్నారని ఆరోపణలు ఉన్నాయన్నారు. తనకు సహకరించని వారిని తన కోటరీ తో దాడిచేయించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వార్డన్ల నుండి .30,000, నుంచి 50,000/ ల వరకు వసూలు చేశారని. ఇలా ఇప్పటికే దాదాపుగా 50 మెమోల వరకు ఇచ్చినట్లు తెలిపారు. తనకు అనుకూలంగా ఉన్న హిందూపురం ఏ బి సి డబ్ల్యూ సుబ్బారాయుడు ఈమె కోటరిలో ముఖ్యుడని, ఇతను కూడా వార్డెన్లను పీడించి రూ.2 వెల చొప్పన ఇవ్వాలని తీసుకుంటున్నాడని, గతంలో ఈయన వార్డెన్‌గా ఉన్నప్పుడు భోగస్ హాజరు వేసి లక్షలాది రూపాయలు అవినీతిచేశారని, ఆరోపించారు. రమేష్ అనే ఒక పొరుగు సేవల వర్కర్ ద్వారా వార్డన్లకు ఫోనులు చెయించి ఆమె డబ్బులు డిమాండ్ చేసి తీసుకుంటున్నారని ప్రచారం జరుగుతుందని తెలిపారు. కావున ప్రభుత్వ శాఖ పరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయవలసిందిగా కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు కేశవ, నందకిషోర్, భరత్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## కనువిందు చేసిన గోదాదేవి అలంకారం



**తాడిమర్రి, జనవరి 6 ప్రభాతవార్త**

ధనుర్మాసం పురస్కరించుకుని తాడిమర్రి కన్యక పరమేశ్వరి ఆలయంలో సోమవారం గోదాదేవి అలంకరణ నిర్వహించారు. అమ్మవారి మూల విరాట్‌కు పంచామృతాభిషేకం అనంతరం పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించి గోదాదేవిగా అలంకరించారు. ధనుర్మాసం ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకుని గోదాదేవి చరిత్రను భక్తులకు తెలియజేశారు. ముంటిమడుగు చంద్రకళ తదితర భక్తులు అమ్మవారి విగ్రహానికి గోదాదేవి అలంకరించారు. ఈ అలంకరణలో భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని ఫల పు ష్పాలు సమర్పించి, గోదాదేవి పాసరమును చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మహామంగళ హారతి, తీర్థప్రసాద వినియోగం జరిగింది.

## లత్తవరం, లత్తవరం తండా పంచాయతీల విలేజ్ ప్రొఫైల్ బుక్లెట్ తయారీ



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు విలేజ్ ప్రొఫైల్ బుక్లెట్‌ను అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త**

మండల పరిధిలోని లత్తవరం, లత్తవరం తండా గ్రామ పంచాయతీలకు సబంధించిన సమగ్ర వివరాలతో విలేజ్ ప్రొఫైల్ బుక్లెట్ తయారు చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప ప్రత్యేక చొరవతో గ్రామ సచివాలయ సిబ్బంది ఆయా గ్రామాలకు చెందిన అన్ని వివరాలను విలేజ్ ప్రొఫైల్ బుక్లెట్‌లో పొందుపరిచారు. అందులో గ్రామాల విస్తీర్ణం, భూములు, జనాభా, ఇండ్లు, పశువులు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, రోడ్లు, డ్రైనేజీలు తదితర అన్ని అంశాలను అందులో పొందుపర్చారు. ఈక్రమంలో సోమవారం గ్రామ సచివాలయ, స్థానికులు తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీఓ బి.వి.రవికుమార్, మండల వ్యవసాయాధికారి జి.శుభకర్, ఉపాధిహామీ ఏపీఓ బి.విమలతోపాటు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ స్టాన్లీ పాల్‌కు విలేజ్ ప్రొఫైల్ బుక్లెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో లత్తవరం మాజీ సర ్పంచ్ బోదపాటి గోవిందప్ప, పంచాయతీ కార్యదర్శి ఆషేర్‌బాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ అనీల్‌కుమార్, లత్తవరం లత్తవరం తండాలకు చెందిన వంకలపాటి మోహన్, సుంకన్న, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని పురస్కరించి ట్రెక్కింగ్




నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి ఆచరణ చేస్తున్న విద్యార్థులు

**బళ్లారి, జనవరి06, ప్రభాతవార్త**

ఏఐడీఎస్ఓ ఆధ్వర్యంలో మహా స్వాతంత్ర్య పోరాట యోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 128వ జన్మదినం ఆచరణ సందర్భంలో విద్యార్థులు, యువజనుల్లో నేతాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు జిల్లాలో ప్రముఖ పర్యాటక స్థలమైన సండూరు అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్ చేపట్టారు. ప్రముఖ స్థలాలైన నారీహళ్ల చెరువు, సండూరు వ్యూ పాయింట్ తదితర పర్వతాలను ఆరోహణ చేశారు. ఏఐడీఎస్ఓ రాష్ట్ర కోశాధికారి సుభాష్, జిల్లాధ్యక్షుడు కె.ఈరన్న, కార్యదర్శి కంబలి మంజునాథ్, ఎం.శాంతి, ఉమ, నిహారిక, సభ్యులు సమీర్, విరూపాక్ష, సతీష్, పూజిత తదితరులు పాల్గొన్నారు. సుమారు వందలాది మంది విద్యార్థులు ట్రెక్కింగ్‌లో పాల్గొన్నారు.

## టవర్ క్లాక్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలంటూ ఎమ్మెల్యే భరత్‌రెడ్డి సూచన



నగరంలోని రాయల సర్కిల్‌లో టవర్ క్లాక్ నిర్మాణణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భరత్‌రెడ్డి

**బళ్లారి, జనవరి06, ప్రభాతవార్త**

నగరంలోని రాయల సర్కిల్‌లో నూతనంగా నిర్మిస్తున్న గడియార గోపురం (టవర్ క్లాక్) నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి పరిశీలించారు. దుర్గమ్మ గుడి నుంచి రాయల సర్కిల్‌కు వెళ్లే రైల్వే అండర్ పాస్ రోడ్డు అభివృద్ధి, కాంక్రీట్ నిర్మాణ పనులను ఈ సందర్భంలో వీక్షించిన ఆయన త్వరితగతిన పనులు పూర్తి చేయాలని హాజరైన కాంట్రాక్టర్‌లకు సూచించారు. టవర్ క్లాక్ నిర్మాణం పనులు పూర్తికాగానే ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె.శివకుమార్‌లను ఆహ్వానించినట్లు, త్వరలోనే వారి సమయావకాశం చూసుకుని ప్రారంభోత్సవం తేదీని ప్రకటిస్తామని, ఈలోగా పనులు త్వరగా పూర్తి చేస్తే సార్వజనికుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంలో పీడబ్ల్యూడీ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హేమరాజ్, ఏఈఈ సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు ఎం.సుబ్బరాయుడు, టిల్లు, రత్నబాబు, కాంట్రాక్టర్‌లతో పాటు నగరపాలికె సభ్యులు పాల్గొన్నారు.

## పార్కుల్లో ఇకపై ధ్యాన కేంద్రాల స్థాపన

- ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి



గాంధీనగర్ హౌసింగ్ బోర్డు కాలనీలో పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ సంస్థ ఏర్పాటు చేసిన చెట్లు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే భరత్‌రెడ్డి శ్రీకారం చుట్టినప్పటి దృశ్యం

**బళ్లారి, జనవరి06, ప్రభాతవార్త**

నగరంలోని ఆయా ప్రాంతాల్లో గల పది ప్రముఖ ఉద్యానవనాల్లో ధ్యాన కేంద్రాల స్థాపనకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి తెలిపారు. గాంధీనగర్ హౌసింగ్ బోర్డు కాలనీలో పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ మూవ్‌మెంట్ సంస్థచే ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మాట్లాడారు. సంస్థ చేసిన సూచనను స్వీకరిస్తున్నట్లు, ఈ మేరకు నగరంలోని పది పార్కుల్లో ధ్యాన కేంద్రాలను నిర్మించడం జరుగుతుంది. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మానసిక క్షోభకు గురైన వారు దాని నుంచి బయటపడేందుకు ధ్యానం ఎంతగానో సహకరిస్తుందన్నారు. మరెంతో మందికి ప్రాణదానం కూడా ధ్యానం చేస్తుందని, నేటి స్పీడ్ యుగంలో ప్రజలు అనేక రీతుల్లో ఒత్తిడికి గురవుతున్నారు. దీనివల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. దీనికంతటికి చక్కటి పరిష్కారం ధ్యానం చేయడమేనని నారా భరత్‌రెడ్డి చెప్పారు. దీనికి ముందు మాట్లాడిన మాస్టర్ అయ్యప్ప ప్రతి దేవస్థానం పిరమిడ్ కేంద్రం కావొచ్చునన్నారు. నగరంలోని పార్కుల్లో ధ్యాన కేంద్రాలు స్థాపిన జరగాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. మాస్టర్ కేతప్ప మాట్లాడుతూ స్కూళ్లు, కాలేజీల్లో ధ్యానం తప్పనిసరి జరగాలి, దేశంలోని అన్ని ఉద్యానవనాల్లో ధ్యాన కేంద్రాల స్థాపన జరగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అతిథులకు సుమారెడ్డి స్వాగతం పలికారు.

## శ్రీ పాలిపాటి దీన్నే ఆంజినేయస్వామి దేవస్థానం నందు టెంకాయలు, పూజా సామాగ్రి వేలంపాట



వేలంపాట నిర్వహిస్తున్న ఆలయ ఈఓ సి.రవీంద్రరాజు

**నల్లచెరువు, జనవరి 06 ప్రభాతవార్త:**

నల్లచెరువు మండల పరిధిలోని వెలసిన ప్రసిద్ది పుణ్యక్షేత్రం శ్రీ పాలిపాటి దీన్నే ఆంజినేయస్వామి దేవస్థానం నందు టెంకాయలు, పూజా సామాగ్రి విక్రయించుకొనుటకు సోమవారం వేలంపాట నిర్వహించినట్లు ఆలయ ఈఓ సి.రవీంద్రరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో టెంకాయలు, పూజా సామాగ్రి, పూలహారాలు, విడిపూలు వంటివి విక్రయించుకునే హక్కునకు వేలంపాట నిర్వహించినట్లు తెలిపారు. ఈ వేలం పాట దక్కించుకున్న వారికి ఈ నెల 7వ తేదీ నుండి వచ్చే ఏడాది 6వ తేదీ వరకు శ్రావణమాసం మినహాయించి ఉంటుందన్నారు. ఈ వేలంపాటలో టెంకాయలు, పూజా సామాగ్రి విక్రయించుకొనుటకు రూ.2,60,000లకు కొమ్మినేని రెడ్డెప్ప దక్కించుకున్నారని తెలిపారు. పూలహారాలు, విడిపూలు విక్రయించుకొనుటకు రూ.28,000 బి.సాంబశివ వేలం దక్కించుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా దేవాదాయశాఖ సీనియర్ అసిస్టెంట్ బి.వెంకటేశ్వర్లు, పర్యావేక్షణ అధికారిగా వ్యవహరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాసరి నాగరాజు, రెడ్డెప్ప, ఆలయ సిబ్బంది, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్ కింద పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

**నల్లచెరువు, జనవరి 06 ప్రభాతవార్త**

నల్లచెరువు మండల పరిధిలోని కమ్మవారి పల్లికి చెందిన హనుమంతురెడ్డి ప్రమాదవ శాస్తు గాయ పడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు కమ్మవారి పల్లి గ్రామ వీధుల గుండా ఈ మధ్యలో సీసీ రోడ్లు శాంక్షన్ కావడంతో రోడ్లు వేస్తున్న మిల్లర్ అటుఇటు పోవడంతో మూగవాడైన హనుమంతు రెడ్డి మిల్లర్ కింద పడడంతో గ్రామస్తులు గమనించి హటాహుటీగా బయటకు తీసి తీవ్రంగా గాయపడిన హనుమంతు రెడ్డికి 108 వాహనంలో కదిరి ఆసుపత్రికి తరలించారు వైద్యులు సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం అనంతపురం ఆసుపత్రికి తీసుకెళ్ళాలని వైద్యులు తెలిపారు.



మిల్లర్ కింద పడి గాయాలతో పడి ఉన్న హనుమంతు రెడ్డి

